నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
శనివారం | ఏప్రిల్ 06, 2024 | www.navatelangana.com

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ క్రోధి నామ సంవత్సర (2024-25) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. స్థానిక ఓల్డ్‌కాలనీలోని శ్రీ ఉమా మహేశ్వర మార్కండేయ ఆలయంలో దీనిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్, నాయకులు వంగరి రవికుమార్, సదానందం, కృష్ణ, బంక వీరయ్య, గాదె వెంకటయ్య, సామల విశ్వేశ్వర్‌రావు, వేణుగోపాల్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

పెంచికల్‌పేట్ :మండలంలోని కొండపెల్లి గ్రామానికి చెందిన కారు పోచయ్య గురువారం ఏనుగు దాడిలో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని అటవీ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ అనిల్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బొయిరె బండు, మాజీ సర్పంచ్ ఉపాసి సంజీవ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు లచ్చన్న, ఎస్‌సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



అక్రమంగా వేసిన షెడ్డు తొలగింపు

- ఆలయ నిర్మాణం కోసం వేశామని కాలనీవాసుల అడ్డగింత



షెడ్డు తొలగిస్తున్న రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్‌ఆర్‌ఓ కాలనీలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వేసిన షెడ్డును శుక్రవారం రెవెన్యూ అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా కాలనీవాసులుకు, అధికారులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. స్థానిక ఆర్‌ఆర్‌ఓ కాలనీలోని ప్రభుత్వ స్థలంలో ఇటీవల ఒక ఆలయ నిర్మాణం కోసం స్థానికులు షెడ్డు నిర్మించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ కిరణ్ ఆ ప్రదేశానికి వెళ్లి షెడ్డు తొలగించాలని కోరారు. వార్డు కౌన్సిలర్ పిర్సింగుల జయచందర్, బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ శివగౌడ్‌తో పాటు కాలనీవాసులు తహసీల్దార్‌తో వాగ్వివాదానికి దిగారు. ఆలయ నిర్మాణం కోసం షెడ్డు వేశామని, తొలగించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలం కాబట్టి తొలగించాల్సిందేనని తహసీల్దార్ కూడా పట్టుపట్టడంతో కాలనీవాసులు షెడ్డు వద్ద బైటాయించారు. దీనితో పోలీసులు రంగంలోకి దిగారు. టౌన్, రూరల్ సీఐలు శంకరయ్య, రాంబాబు, ఈజ్‌గాం ఎస్ఐ రామన్‌కుమార్, టౌన్ ఎస్ఐ అంజయ్యలు సంఘటనాస్థలానికి చేరుకొని బందోబస్తు నిర్వహించారు. ఈ స్థలం ప్రభుత్వం ఇతరులకు కేటాయించిందని, ఆలయ నిర్మాణం కోసం వేరే స్థలాన్ని కేటాయిస్తామని తహసీల్దార్ హామీ ఇవ్వడంతో కాలనీవాసులు ఆందోళన విరమించారు.



పోలీసులతో వాగ్వివాదానికి దిగిన మహిళలు

వారొస్తే..వీరిలో కలవరం..!

- బీఆర్ఎస్ నుంచి కొనసాగుతున్న వలసలు
- గులాబీగూటిని వదిలి అధికార పార్టీలో చేరికలు
- వారి రాకతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లోనూ గుబులు
- తమకు వచ్చే అవకాశాలు కోల్పోతామనే ఆందోళన
- ఉమ్మడి జిల్లాలో రసవత్తరంగా మారుతున్న రాజకీయాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

వారి పార్టీ అధికారం కోల్పోయింది..ఇన్నాండ్లు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ అధికారాన్ని హస్తగతం చేసుకుంది. దీంతో అధికార పార్టీలో ఉంటే పనులు జరుగుతాయనే ఉద్దేశంతో కొందరు.. రాజకీయ, పదవుల కోసం మరికొందరు పార్టీ మారేందుకు సిద్ధమవుతుండటం ఆసక్తికరంగా మారింది. అధికారంలో ఉన్నన్ని రోజులు గులాబీ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించిన నాయకులు, కార్యకర్తలు తాజాగా ఆ పార్టీని వీడుతున్నారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇప్పటికే పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు కారు దిగి హస్తం పార్టీలో చేరగా.. లోక్‌సభ ఎన్నికల నాటికి మరింత మంది కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరోపక్క గులాబీ నాయకులు హస్తం వైపు రావడంతో కాంగ్రెస్‌లో ఇన్నాండ్లు క్రియాశీలకంగా ఉన్న వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కష్టపడి పనిచేసి అధికారంలోకి వచ్చేందుకు కృషిచేసిన తమకు వారి రాకతో ఎక్కడ అన్యాయం జరుగుతుందోననే కాంగ్రెస్ నాయకుల్లో కలవరం మొదలు కావడం చర్చనీయాంశంగా మారుతోంది.

ఉద్యమ కాలంతో పాటు అధికారంలో ఉన్న ఈ పదేండ్ల పాటు ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా ఉండేది. అక్కడక్కడ కొందరు మినహా ఉమ్మడి జిల్లా ఉమ్మడి జిల్లా అంతగా ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులే ప్రాతినిధ్యం వహించారు. ఊరూరా నాయకులు, కార్యకర్తలకు కొదువలేని పరిస్థితి. ఆ పార్టీలో వివిధ పదవుల్లో అవకాశాలు రావాలంటే అదృష్టం ఉండాలనే అభిప్రాయం ఉండేది. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కారు పార్టీ ఘోర పరాజయం చవిచూడటంతో పరిస్థితి ఒక్కసారిగా తిలకిందులైంది. అధికారం దూరం కావడంతో పార్టీలో క్రియాశీలకంగా ఉన్న నాయకులు ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీలో చేరిపోగా.. మరికొందరు అదే బాటను అనుసరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, విఠల్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డితో పాటు పలువురు జడ్పీ, మున్సిపల్ చైర్మెన్లు కాంగ్రెస్‌లో చేరగా.. మాజీ ఎంపీ గోడం నగేష్, జడ్పీ చైర్మెన్ జనార్దన్‌రాథోడ్, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు బీజేపీలో చేరారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి సైతం కాంగ్రెస్‌లో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. వీరితో పాటు వివిధ మండలాలకు చెందిన జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్, మున్సిపల్ కౌన్సిలర్లు గులాబీ గూటిని వీడి కాంగ్రెస్, బీజేపీలో చేరారు. లోక్‌సభ ఎన్నికల నాటికి మరికొందరు మరికొందరు చేరేందుకు సిద్ధమవుతున్నారు.



ఇటీవల ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్

అవకాశాలు కోల్పోతామనే భయం..!

బీఆర్ఎస్ నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతుండటంతో ఇన్నాండ్లు హస్తం జెండా మోసిన నాయకుల్లో గుబులు రేపుతోంది. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పదేండ్ల పాటు అధికారానికి దూరమైన తాము కష్టపడి పనిచేసి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చామని..బీఆర్ఎస్ నాయకుల చేరికతో తమకు రావాల్సిన అవకాశాలు కోల్పోతామేమోననే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కంటే ముందు వరకు తమకు ప్రత్యర్థులుగా ఉన్న బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరుతుండటం.. తమ అవకాశాలకు గండికొట్టే అవకాశం ఉందని కలవర పడుతున్నారు. పదేండ్లకు కాంగ్రెస్‌కు అధికారం దక్కడం.. ఆ పార్టీలో అనేక ఏండ్ల నుంచి జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, కౌన్సిలర్లుగా పోటీ చేసి వివిధ పదవులు పొందాలనే ఆశతో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఇతర పార్టీల నుంచి వలస నాయకుల రాకతో నిరుత్సాహానికి గురవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు చెందిన కీలక నాయకుల వెంట వారి అనుచరులు సైతం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో వారికే ప్రాధాన్యం ఇస్తుంటారని.. ఏండ్లుగా పార్టీ జెండా మోసి అధికారంలోకి వచ్చేందుకు కృషిచేసిన తమలాంటి వారికి మొండి చేయి మిగిలే అవకాశం ఉందని అనేక మంది కాంగ్రెస్ క్రియాశీల నాయకుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా ఆయా పార్టీల నాయకుల మధ్య వార్ కొనసాగుతోందనే ప్రచారం జరుగుతోంది.

ఏనుగు దాడిలో మృతి చెందిన బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం



నవతెలంగాణ - చింతలమానేపల్లి

రెండు రోజుల క్రితం ఏనుగు దాడిలో మరణించిన బూరెపల్లి గ్రామానికి చెందిన అల్లూరి శంకర్ కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడాం గణపతి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. అంతకు ముందు ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి, మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కస్తూరి సత్యనారాయణ, మండల అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ మహిళా నాయకురాలు బండి శైలజగౌడ్, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హుండీ దొంగల అరెస్టు



నవతెలంగాణ-దండేపల్లి

మండల కేంద్రంలోని మాల్గాని మల్లన్న దేవాలయంలోనీ హుండీతో పాటు షేక్ హాజీకి చెందిన ట్రాలీ ఆటోను బుధవారం గుర్తుతెలియనిని వ్యక్తులు దొంగిలించారు. బాధితుల నుండి ఫిర్యాదు తీసుకున్న ఎస్ఐ స్వరూప్‌రాజ్ విచారణ ప్రారంభించారు. గురువారం గూడెం చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు కనిపించడంతో వారిని అదుపులో తీసుకొని విచారించారు. తూర్పాటి కనకయ్య, పత్తి రాజు నేరని అంగీకరించడంతో రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. పట్టుబడిన వారి నుండి ట్రాలీ ఆటో, ఆలయంలో చోరీకి గురైన నగదుతో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒకరోజు వ్యవధిలోనే దొంగలను పట్టుకున్న ఎస్ఐ స్వరూపరాజ్ సిబ్బందిని సిఐ అల్లం నరేందర్ అభినందించారు.

రేపు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 7న ఆదివారం జిల్లా కేంద్రంలోని తాటియ గార్డెన్‌లో జిల్లాలోని రెండు నియోజకవర్గాల కాంగ్రెస్ బూత్ స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ చైర్మన్ కొప్పుల రాజు హాజరుకానున్నారు. మధ్యాహ్నం 1గంటకు నిర్వహించే సమావేశానికి కాంగ్రెస్ శ్రేణులు హాజరు కావాలని పేర్కొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

బాబు జగ్జీవన్‌రాం 117వ జయంతిని శుక్రవారం కాగజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక చింతగూడ చౌరస్తాలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, ఇన్‌ఛార్జి జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 30 ఏళ్ల పాటు కేంద్ర కేబినెట్‌లో మంత్రిగా, ఉప ప్రధానిగా జగ్జీవన్‌రాం పని చేసి దేశాభివృద్ధి కోసం పాటు పడ్డారని అన్నారు. ఆయన ఆడుగుజాడలలో నడిచి దళిత సమాజాభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా సీపీఐ(ఎం) పార్టీ నాయకులు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంజం ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక అసోషియేషన్ కార్యా లయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మార్త సత్యనారాయణ, యు నారాయణ, కలికోట రమణయ్య ఫారూక్, బాలరాజు పాల్గొన్నారు. పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో స్థానిక సర్‌సిల్క్ చౌరస్తాలోని జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఏటుకూరి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ జగ్జీవన్‌రాం ఆశయాలు పాటించడం, సాధించడమంటే సమాజంలోని రుగ్మతలను రూపుమాపడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఎనగంటి భిక్షపతి, పత్తిపాక శ్రావణ్‌కుమార్, రతన్‌సైన్, మడావి హన్మంతు, తంగిడిపెల్లి రాకేష్, గుండు యాదగిరి, సంపత్, రమేష్, సాంబశివరావు, రాజకమలాకర్‌రెడ్డి, యుఎన్ చారి, సుధాకర్, ప్రకాష్ పాల్గొన్నారు.

కాసిపేట : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జాడి పోశం, సలహాదారులు పల్లె మల్లయ్య, మద్దినేని చిన్న భీమయ్య, ఎస్టీ సెల్ ఇన్‌చార్జి కొమ్ముల బాపు, తత్ర భీంరావు, సహాయ కార్యదర్శి దుర్గం రాంచందర్, లంక లక్ష్మణ్, రాంటెంకి వాల్దేవ్, నవనందుల తిరుపతి, మైదం రమేశ్, కరీం, రత్నం బానయ్య పాల్గొన్నారు.

చింతలమానేపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రాం జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజుగౌడ్ బెజ్జూరు మండల డిటి భీమ్లానాయక్, ఆర్ఐ జాఫర్, సిబ్బంది జలంధర్, సందేశ్, సంధ్య, ఈశ్వర్ పలువురు వీఆర్ఏలు పాల్గొన్నారు.



కాగజ్‌నగర్‌లో జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు



కాసిపేట : జగ్జీవన్‌రాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు



చింతలమానేపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న అధికారులు, సిబ్బంది

సత్ప్రవర్తనతో ఉంటే రౌడీషీట్ ఎత్తేస్తాం : డీఎస్పీ సదయ్య

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సత్ప్రవర్తనతో ఉంటే రౌడీషీటర్లపై పెట్టిన కేసులను ఎత్తివేస్తామని డీఎస్పీ సదయ్య అన్నారు. డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు నమోదై ఉన్న రౌడీషీటర్లకు పోలీస్‌స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. రౌడీషీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని, మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనతో ఉంటే రౌడీషీట్ ఎత్తేస్తామన్నారు. గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. తొందరపాటులో నేరాలు చేస్తే కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులలో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, నేరస్తులు చట్టం నుండి తప్పించుకోవడం అసాధ్యమన్నారు. నేరం చేసే ముందు రౌడీ షీటర్లు తమ కుటుంబాలు, పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. భూ కబ్జాలు, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సతీష్, వాంకిడి సీఐ శ్రీనివాస్, రెబ్బన ఎస్సై చంద్రశేఖర్, ఆసిఫాబాద్ పట్టణ ఎస్సై ప్రవీణ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్-నిర్మల్
శనివారం | ఏప్రిల్ 06, 2024 | www.navatelangana.com

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

నవతెలంగాణ-ఉట్నూర్



గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిలా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని యెందా, ఉమ్రి గ్రామాల్లో పర్యటించారు. ఉమ్రి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయాన్ని దర్శించుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో నీటి ఎద్దడి కష్టాలు లేకుండా చూస్తానని అన్నారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా ఆదిలాబాద్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ దిలీప్ కుమార్, అధికారులు, నాయకులు ఉన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో ఉచిత వైద్య శిబిరాలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్




మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో శుక్రవారం మామిడిగూడ, వాన్వట్, ఆశ్రమ పాఠశాలలో ప్రత్యేక ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేశామని డాక్టర్ సర్ఫరాజ్ తెలిపారు. జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీఓ, డీఎంహెచ్ఓ ఆదేశాలతో ఈ క్యాంపులు ఏర్పాటు చేసినట్టు డా.సర్ఫరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీ బాయి, ప్రేమసింగ్, ఇందుబాయి, రుక్మిణి, సుమిత్ర, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా మొరం తవ్వకాలు

- పట్టించుకోని సంబంధిత శాఖాధికారులు
- రూ.లక్షల్లో వ్యాపారం

జిల్లాలో అక్రమ మొరం తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. రెవెన్యూ, అటవీశాఖ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా కొందరు భూభకాసురులు తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటూ రూ.లక్షలు సంపాదిస్తున్నారు. సంబంధిత రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు అటూ వైపు చూడక పోవడంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. దీంతో రూ.లక్షల్లో ప్రభుత్వ ఆదాయానికి గండీ పడుతోంది.



కజ్జర్ల గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిలో మొరం తవ్వకాలు

నవతెలంగాణ-తలమడుగు

తలమడుగు మండలంలోని కజ్జర్ల, దేవాపూర్ గ్రామాల శివారుల్లోని ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు భూభకాసురులు రాత్రి, పగలు అనే తేడా లేకుండా అక్రమ మొరం తవ్వకాలు చేపడుతున్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో టిప్పర్లలో మొరం జిల్లా కేంద్రానికి తరలిస్తున్నారు. టిప్పర్ ఒకింటికి రూ.2వేల నుంచి రూ.3వేలకు అమ్ముతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. కజ్జర్ల, దేవాపూర్ శివారు ప్రాంతంలో విలువైన ఎర్రని మొరం ఉంటుంది. దీనికి మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో ఈ ప్రాంతం నుంచి ఎక్కువగా మొరం తవ్వకాలను నిర్వహిస్తున్నారు. అక్రమ మొరం తవ్వకాలు జరుగకుండా ఆపాల్సిన రెవిన్యూ, అటవీశాఖ, మైనింగ్ అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తేనే తప్ప అధికారులు అటు వైపు చూడటం లేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ క్వారీల్లో అనుమతులు తీసుకొని మాత్రమే మొరం తవ్వకాలు చేపట్టాలి. కాని వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారు. ప్రతి రోజు జిల్లా కేంద్రానికి మొరం టిప్పర్లలో తరలివెలుతున్న అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ప్రభుత్వ భూముల్లోనే కాకుండా ప్రయివేట్ భూముల్లో రాత్రుల్లో మొరం తవ్వకాలు జరిపిన దాఖలాలు ఉన్నాయి. బాధితులు పలుమార్లు అధికారులకు విన్నవించిన వారిని కట్టడి చేయడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తాంసి మండలంలోని పొన్నారి శివారులో గతంలో రైతుల పంట భూముల్లో రాత్రి సమయంలో తవ్వకాలు జరిపారు. పంట భూములు పూర్తిగా గుంతలమయంగా మారాయి. దీంతో రైతులు మొరం తవ్వకాలను అడ్డుకునేందుకు వెళ్లిన వారిపై దాడులకు పాల్పడ్డ సందర్భాలు ఉన్నాయి. దీంతో అధికారులు సైతం మొరం తవ్వకాలు జరుపుతున్న వ్యాపారులపై చర్యలు తీసుకునేందుకు జంకుతున్నారు. అక్రమార్కులు అందరూ సిండికేట్‌గా మారి పట్టణ శివారు ప్రాంతాల కాలనీలను పంచుకొని మొరం సరఫరా చేస్తున్నట్టు తెలుస్తోంది. రోజు రోజుకి ప్రకృతి సంపద అంతరించిపోతుంటే మొరం తవ్వకాల నిర్వాహకులు విలువైన టేకు చెట్లతో పాటు వివిధ రకాల చెట్లను కూడా తొలగిస్తూ మొరం తవ్వకాలను జరుపుతున్నారు. ప్రకృతి సంపదను కొల్లగొడుతూ అక్రమంగా వ్యాపారం చేసుకుంటున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులకు చర్యలు తీసుకోకపోవడం పట్ల అనుమానాలకు తావిస్తోందని పలువురు చర్చించుకుంటున్నారు. గతంలో దేవాపూర్ గ్రామ శివారు ప్రాంతంలో మొరం తవ్వకాల క్వారీలో నిలిచిన నీటిలో అదే గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు స్నానానికి వెళ్లి మునిగి చని పోయిన సంఘటనలు ఉన్నాయి. గత వారం రోజుల కింద



మొరం తవ్వకాలు నిర్వహిస్తుండగా 4 పొక్లెయిన్‌లను పట్టుకొని జరిమానా విధించారు. అయిన ఎలాంటి భయం చెందకుండా యథేచ్ఛగా రాత్రి వేళల్లో మొరం తవ్వకాలను నిర్వహిస్తున్నారు. కజ్జర్ల శివారు ప్రాంతంలో వెయ్యి ఎకరాల ప్రభుత్వభూమి ఉండగా, గత ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం సర్వే కూడా నిర్వహించారు. ఆ భూముల్లో సైతం మొరం తవ్వకాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ప్రభుత్వ భూముల్లో అక్రమ మొ రం తవ్వకాలపై దృష్టి సారించి, మొరం తవ్వకాలను అడ్డుకొని, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు

ఊదుగు తిరుపతి, రైతు, కజ్జర్ల



కజ్జర్ల గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్నారు. దీనిపై అధికారులు, నాయకులు ఎవరూ స్పందించడం లేదు. కనీసం పశువులకు మేత మేయడానికి స్థలం లేకుండా మొరం తవ్వకాలు జరుపుతున్నారు. చెట్లను తొలగిస్తు మొరం తవ్వుతున్నారు. చివరికి రాళ్లు మాత్రమే మిగులుతున్నాయి.

తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం

రాజ్‌మోహన్, తహసీలార్

అక్రమం ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు జరుగుతున్నట్టు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటాం. ఇటీవల కజ్జర్ల గ్రామ శివారులో అక్రమ మొరం తవ్వకాలు జరుగుతున్నట్టు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించాం. తవ్వకాలు జరుపుతున్న చోట నాలుగు పొక్లేయిన్‌లను సీజ్ చేసి మైనింగ్ శాఖ అధికారులకు అప్పగించాం.

పనులను వెంటనే పూర్తి చేయాలి

- నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నవతెలంగాణ-లక్ష్మణచాంద

గోదాము పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని బోరిగామ గోదామును పరిశీలించారు. వెహింగ్ మిషన్, ఇతర పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, కాంట్రాక్టర్ జగన్ మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో శుక్రవారం గ్రామ సేవాలాల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల దాహం తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాథోడ్ మధుకర్, ఉపసర్పంచ్ విష్ణు, ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు చౌహాన్ కిషోర్, జాదవ్ పరశురామ్, జాదవ్ ఆనంద్ రావ్, చౌహాన్ పునీరాం, రాథోడ్ గణేష్, తానాజి నాయక్, దినేష్ పటేల్, ఉద్యోగ సంఘం సభ్యులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



నవతెలంగాణ-తాంసి

ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం యూనియన్ జిల్లా కార్యదర్శి అద్దంకి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గొట్కూరి, కప్పర్ల, గ్రామాలతో పాటు వివిధ గ్రామాల ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాలను పరిశీలించి, కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన కుటుంబాలకు చెందిన కూలీలే ఉపాధి హామీ పనులకు వస్తుంటారని అన్నారు. ఆ నిరుపేద కుటుంబాలకు ఎప్పటికప్పుడు బిల్లులు పెండింగ్ లేకుండా కూలీ డబ్బులు ప్రభుత్వం వారి అకౌంట్లో జమ చేయాలన్నారు. పని ప్రదేశంలో టెంట్లు, తాగునీరు ప్రథమ చికిత్స కిట్లను అందుబాటులో ఉండే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ వికాస్ మహత్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ప్రతీ పౌరుడికీ సమాన విలువ కలిగిన ఓటు హక్కును రాజ్యాంగం మనకు కల్పించిందని అన్నారు. అలాంటి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలింగ్ శాతం పెంచాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. విద్యావంతులు కూడా ఓటు హక్కును వినియోగించుకోలేకపోవడం విచారకరమని అన్నారు. మే 13న జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ముందుగా బాబు జగ్జీవన్‌రాం జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ స్పోర్ట్స్ అథారిటీ అధికారి వెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి మోహన్ , ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ శంకర్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో నీటి సమస్య పరిష్కారం

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో రోగులకు తాగునీటి సమస్య ఉండేది. పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో శుక్రవారం ఏజెన్సీ అదనపు వైద్యాధికారి మనోహర్ నీటి సమస్యను పరిష్కరించారు. ఫిల్టర్ వాటర్ తెప్పించి వాటర్ ఫ్రిజ్‌ను ప్రారంభించారు. రోగులకు ఆస్పత్రిలో ఫిల్టర్ వాటర్ అందిస్తామని తెలిపారు. దీనితో పాటు గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు. వారి వెంట ఐటీడీఏ ఏఈ రాథోడ్ సునీల్, హెచ్ఈఓ తులసిదాస్, నాందేవ్, హెచ్ఏ కైలాస్ ఉన్నారు.



మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బడుగుబలహీన వర్గాల కోసం మహనీయులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తించాలని, అందులో భాగంగానే పాఠశాలలు, జీపీ భవనాల్లో మహనీయుల జయంతి, వర్ధంతులు నిర్వహించాలని ఆదేశించామని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శుక్రవారం మాజీ ఉప ప్రధాన మంత్రి దివంగత నేత బాబుజగ్జీవన్ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఎస్సీ కార్పోరేషన్ ఆవరణలోని బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి కలెక్టర్ అధికారులు, ఆయా సంఘాల నాయకులతోకలిసి పులమాలలు వేశారు. అనంతరం అదే ఆవరణలోని అంబేద్కర్, మహాత్మ జ్యోతిబా పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల స్ఫూర్తిగా తీసుకుంటు యువత ప్రభుత్వ అవకావాలను సద్వినియోగం చేసుకుంటు ఉన్నతంగా ఎదగాలన్నారు. సమసమాజన స్థపన కోసం మహనీయుల చేసిన కృషి, వారి జీవిత చరిత్రలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జగ్జీవన్ రాం చేసిన సేవలను గుర్తిస్తు ప్రభుత్వం జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్న కూడా మహనీయుల చరిత్రను తెలియజేడానికి ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జగ్జీవన్ రాం జయంతిని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత అభివృద్ధి అధికారి సునీత, అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో...

దళితుల అభ్యున్నతితో పాటు బడుగుబలహీన వర్గాల కోసం మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. శుక్రవారం జగ్జీవన్‌రాం జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. స్థానిక జగ్జీవన్‌రాం చౌక్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ 27 ఏండ్లకే శాసన సభ మండలి సభ్యునిగా ఎన్నికయ్యారని తెలిపారు. 33 ఏండ్ల పాటు కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్‌రాం అందించిన సేవలు మరవలేనివని తెలిపారు. జయంతి, వర్ధంతుల రోజునే వారి స్మరించకుండా వారి ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దళితుల కోసం బడ్జెట్ పెడుతున్నారని, కానీ ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. మార్పు రావాల్సిన అవసరం ఉందని అందులో కీలంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు చందాల రాజన్న, ఉశన్న, ప్రవీణ్, అశోక్, దయాకర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం జయంతిని ఘనంగా జరుపుకున్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కులతో కలిసి జగ్జీవన్‌రాం చౌక్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ భారత దేశానికి వైభవాన్ని తీసుకువచ్చిన మహనీయుడు మాజీ ఉపప్రధాని, దివంగతనేత బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. దళిత జాతిలో పుట్టిన బాబు జగ్జీవన్ సుదీర్ఘ పార్లమెంటేరియన్‌గా, ఉపప్రధానిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. జగ్జీవన్‌రాం ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అజయ్, అశ్రఫ్, రాజన్న, కుమ్ర రాజు, వేణు, కొండ గణేష్ ఉన్నారు.

దళిత సంఘాలు, టీడీపీ ఆధ్వర్యంలో...

మరో పక్క దళిత సంఘాలు, టీడీపీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలను నిర్వహించారు. ఎస్సీ కార్పోరేషన్ ఆవరణలోని జగ్జీవన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజారెడ్డి, రఫీక్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు బాబు జగ్జీవన్‌రాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్‌రాం చౌక్ వద్దకు భారీగా చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం డీసీసీబీ చైర్మెన్ అడ్డి బోజారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అత్యధిక కాలం మంత్రిగా పని చేసి, ఎనలేని సేవలందించారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని అడుగు జాడల్లో నడవాలని, ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలని అన్నారు. కార్యక్రమంలో జైనథ్ జెడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, పార్లమెంట్ కోఆర్డినేటర్ సెడ్మకి ఆనంద్‌రావు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాయిన్‌వార్ గంగారెడ్డి, గోపిడి రుక్మారెడ్డి, బండి దేవిదాస్ చారి, సుధాకర్ గౌడ్ ఉన్నారు.

ఉట్నూర్ : భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని శుక్రవారం ఉట్నూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సంఘసంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, 57 సంవత్సరాలు ఎంపీగా, ఉప ప్రధానిగా నిరుపేదల కోసం ఎన్నో రాజకీయ సంస్కరణలు ప్రవేశపెట్టి సేవ చేసిన రాజకీయ నాయకునిగా పేరుపొందరాని అన్నారు. నిరుపేదల కోసం నిరంతరం తన ఊపిరి ఉన్నంతవరకు సేవ చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన చూపిన మార్గంలో మనం నిరుపేదల కోసం బడుగు బలహీన వర్గాలకు సేవలు చేయాలని కోరారు. అనంతరం బీజేపీ నాయకులు మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ పాల్గొని, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, లింగంపల్లి చంద్రయ్య, కాంగ్రెస్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షుడు బిరుదుల లాజర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్, దుట రాజేశ్వర్, అచ్చ దేవానందం, ఖయ్యుమ్, నిస్సార్, పరమేశ్వర్, శ్రీరాములు, అన్నపూర్ణ, నీలాబాయి, రాజేష్ జాదవ్, సంతోష్, కాంగ్రెస్ నాయకులు, మాదిగ కుల పెద్దలు కొమ్ము బాపూరావు, కూటికెలా ఆశన్న, కాంతారావు, కొల్లూరి లింగన్న, బెరిగేడి మనోహర్, అరకిల్లా అశోక్, కాటం రమేష్, బీజేపీ నాయకులు గుగ్లోత్ శ్రీరామ్ నాయక్, కొండారి రమేష్, సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తలమడుగు : స్వాతంత్ర్య సమరయోధుడు మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో గ్రామపంచాయతీ భవనంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ నగేష్, గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి అశోక్, మహిళ సంఘం నాయకురాలు కాటిపల్లి సునీతరెడ్డి, ఐకేపీ సీసీ ఆశమ్మ, అంగన్వాడి కార్యకర్తలు మంజుల, రమణ, పద్మ, ఆశ కార్యకర్తలు సంజన, లక్ష్మి, గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.



ఉట్నూర్‌లో..



తలమడుగులో..



ఆదిలాబాద్‌టౌన్ : నివాళ అర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన ట్రస్మా



ఆసిఫాబాద్ : ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన న్యాయవాది రాపర్తి రవీందర్‌ను తెలంగాణ రికాగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి కిషన్ రావ్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా పూలమాల, శాలువతో సన్మానించి మెమెంటో అందించారు. ఈ సందర్భంగా కిషన్ రావ్ మాట్లాడుతూ రవీందర్ కొన్ని సంవత్సరాలుగా ట్రస్మా న్యాయ సలహాదారులాగా విశిష్ట సేవలందించారని కొనియాడారు. జిల్లాలోని పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. భవిష్యత్‌లో మరెన్నో ఉన్నత పదవులు పొంది పేదల పక్షం వహించి న్యాయం చేస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు పరదేశి దేవ భూషణం, సుబ్బా మహేశ్వరరావ్, జిల్లా నాయకులు లక్ష్మణచారి, సంజీవ్ కుమార్, నరేందర్, కోటేశ్వరరావు, కిరణ్, సోని పాల్గొన్నారు.

3

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కుమురంభీం ఆసిఫాబాద్

శనివారం | ఏప్రిల్ 06, 2024 | www.navatelangana.com

నియోజకవర్గ బీజేపీ రాజకీయ ఇన్‌చార్జిగా విజయ్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం బీజేపీ రాజకీయ ఇన్‌చార్జిగా కొట్నాక విజయ్ నియమితులయ్యారు. ఈమేరకు శుక్రవారం పార్లమెంటు ఇన్‌చార్జి పాయల్ శంకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు అవకాశం ఇచ్చిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

గ్రామాల్లో ఏనుగు భయం

- గాలింపు చేపడుతున్న అటవీ అధికారులు
- కమ్మర్‌గాం, మురళీగూడ వద్ద ఏనుగు జాడ
- డ్రోన్లతో ట్రాక్ చేస్తున్న అధికారులు



ముసులమ్మ గుట్ట వద్ద ఏనుగు..ఇన్‌సెటల్‌లో ఏనుగు గాలింపు కోసం ఉపయోగిస్తున్న డ్రోన్

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

అటవీని అనుకొని ఉన్న గ్రామాల్లో ఏనుగు భయం పట్టుకుంది. గురువారం కొండపెల్లిలో ఏనుగు దాడిలో రైతు మృతిచెందగా మళ్లీ ఏనుగు ఎవరిపై దాడి చేస్తుందోనని ప్రజలు భయపడుతున్నారు. గురువారం రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో బెజ్జూరు నుండి పెంచికల్‌పేట్ వైపుకు వచ్చే ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులకు ఏనుగు కనబడడంతో భయభ్రాంతులకు గురయ్యారు. ఏనుగు రోడ్డు దాటేంతవరకు బస్సులో ప్రయాణికులు బిక్కుబిక్కుమంటు ఉన్నారు. దీంతో అటవీ శాఖ అధికారులు రాత్రంతా ఏనుగు కోసం గ్రామ పరిసరాల్లోకి వస్తుందేమోనని డ్రోన్ సహాయంతో ఏ వైపుకు వెళ్తుందోనని గమనించారు. శుక్రవారం ఉదయం కమ్మర్‌గాం గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలకు ఏనుగు కనిపించడంతో భయభ్రాంతులకు గురై అటవీ అధికారులకు సమాచారం అందించారు. అటవీ అధికారులు ఏనుగు కోసం గాలింపు చేపట్టారు. కమ్మర్‌గాం, మురళీగూడకు వెళ్లే రహదారిలో ముసులమ్మ గుట్ట వద్ద ఆటో డ్రైవర్ ఏనుగును చూసి ఆటో ఆపి వేచిచూడగా ఏనుగు అటవీ ప్రాంతంలోకి వెళ్లింది. నందిగాం, మురళీగూడ, కమ్మర్‌గాం, గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు కోరుతున్నారు. డ్రోన్ సహాయంతో ఏనుగు ఎటువైపు వెళ్తుందోనని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అటవీ అధికారులు త్వరలో ఏనుగు వెళ్లేల చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి కూలి పెరిగింది..

- ఉపాధి హామీ కూలి రూ.28పెంపు
- ఏప్రిల్ 1నుంచి అమలు
- జోరుగా సాగుతున్న పనులు
- వేసవి భత్యం లేక కూలీలకు నష్టం

నవతెలంగాణ-కెరమెరి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు రోజూ చెల్లించే కూలిని కేంద్ర ప్రభుత్వం సవరించింది. గతేడాది ఏప్రిల్ 1 నుంచి ఈ ఏడాది మార్చి వరకు ఉపాధి కూలీ రూ.272 చెల్లిస్తుండగా తాజాగా దీనిని సవరిస్తు రూ.28లకు పెంచింది. దీంతో కూలీలకు దినసరి వేతనం రూ. 300లకు పెరుగగా.. నేటి నుంచి అమల్లోకి రానున్నది. 2005లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రారంభం కాగా మొదట్లో కూలీలకు రూ.87.50 చెల్లించేవారు. 2022లో రూ.12 పెంచగా 2023లో గరిష్ఠంగా కూలీని రూ.272 లుగా నిర్ణయించారు. ఏటా ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి కొత్త వేతనాలను అమలు చేస్తున్నది. తాజా నిర్ణయంతో కూలీలకు ప్రయోజనం కలుగనున్నది.

ముమ్మరంగా పనులు

జిల్లా వ్యాప్తంగా 1,23000 జాబ్‌కార్డులు ఉండగా 1,73000 మంది కూలీలు నమోదై ఉన్నారు. కాగా ప్రస్తుతం ఉపాధి పనులు ముమ్మర్మంగా కొనసాగుతున్నాయి. జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. కూలీల హాజరు, పనుల వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. కూలీలకు సౌకర్యాలు కల్పించాలని ఆదేశిస్తున్నారు. జాబ్‌కార్డు ఉన్న కూలీలకు వంద రోజుల పని కల్పిస్తున్నారు. ఎండల నేపథ్యంలో ఉదయం పూట పనులను చేయిస్తున్నారు. చాలా వరకు వ్యవసాయ పనులు పూర్తికావడంతో వందలాది మంది కూలీలు ఉపాధి బాట పడుతున్నారు. కాగా పెరిగిన వేతనంతో కూలీలకు మరింత ఆర్థిక భరోసా కలుగనుంది.

డమ్మీ హాజరుకు చెక్

ఉపాధి హామీ పథకంలో అక్రమాలకు చెక్‌పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కొత్తగా ఫేక్ హాజరుకు చెక్‌పెట్టేలా నూతన విధానాన్ని తీసుకుచ్చింది. గతంలో ఉపాధి హామీలో కూలీల హాజరును మస్టర్లలో నమోదు చేసేవారు. దీంతో ఒకరికి బదులు మరొకరు పనికి హాజరుకావడం.. ఒక్కరే రెండుసార్లు సంతకం చేయడం వల్ల ఫేక్ హాజరుతో ప్రభుత్వ సొమ్ముకు గండి పడేది. దీనిని అరికట్టేందుకు ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేశారు. కూలీల హాజరు పారదర్శకంగా నిర్వహించేందుకు సీయూజీ సిమ్ కార్డులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా 169 మంది ఫీల్డ్‌అసిస్టెంట్లకు డీఆర్‌డీఓ ద్వారా సిమ్ కార్డులను అందజేశారు. పని ప్రదేశానికి వచ్చిన కూలీల ఫొటోలను తీసి ఉదయం 11గంటల లోపు అప్‌లోడ్ చేస్తారు. అలాగే పని మధ్యలో మరోసారి ఫొటో తీసి అప్‌లోడ్ చేయాలి. దీంతో హాజరు పక్కాగా ఉంటుంది. దీని ద్వారా పని చేసినవారికే వేతనం అందుతుంది.

వేసవి భత్యం లేక కొంత నష్టం

దినసరి కూలిని రూ.28లకు పెంచినా కూలీలు కొంత అసంతృప్తిగానే ఉన్నారని చెప్పొచ్చు. గతంలో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఉండడంతో ఉపాధిహామీ పనులు చేసే కూలీలకు ఏటా ఫిబ్రవరి నుంచి జూన్ వరకు దినసరి కూలీతో పాటు వేసవి అదనపు భత్యం చెల్లించేది. ఈ సమయంలో 15 నుంచి 30 శాతం వరకు అధికంగా కూలీ వచ్చేది. రెండేండ్ల నుంచి దానిని తొలగించడంతో కూలీలకు అదనపు భత్యం రావడం లేదు. అదేవిధంగా పార, గడ్డపారకు కూడా అదనంగా చెల్లించేవారు దీనిని కూడా నిలిపివేశారు.



కెరమెరిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

పెరిగిన వేతనం ఏప్రిల్ నుంచి అందజేస్తాం

సురేందర్ డిఆర్‌డిఓ, ఆసిఫాబాద్

ఉపాధి కూలీలకు కేంద్రం పెంచిన దినసరి కూలి ఏప్రిల్ ఒకటి నుంచి అమలులోకి వచ్చింది. ప్రతి కూలీకి రూ.300రూపాయలు అందుకోవాలి. కూలీలకు పని ప్రదేశంలో అన్ని వసతులు కల్పిస్తున్నాం. ఇప్పటికే ఆయా గ్రామపంచాయతీలకు ఆదేశాలిచ్చాం. పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించని పక్షంలో మా దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటాం.

కూలి పెంపు ఆనందం..

సీహెచ్ శాంత, వాంకిడి



ఉపాధి హామీ పథకం ద్వారా పని చేస్తున్న కూలీలకు దినసరి కూలీ రూ. 28 పెంపు ఆనందంగా ఉంది. దీంతో రోజు కూలీ రూ. 300 పెరిగింది. అయితే గతంలో లేని విధంగా ఈ ఏడాది పని ప్రదేశంలో తాగు నీరు, నీడ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, సౌకర్యం కల్పించడంతో కూలీలకు మేలు జరుగుతుంది. ఉపాధి కూలీ వేతనం కూడా సకాలంలో అందజేస్తే బాగుంటుంది.

వేసవి భత్యం అందించాలి

వడ్లూరి సోమయ్య, ఉపాధి కూలీ, కెరమెరి



గతంలో ఉపాధి కూలీలకు నాలుగు నెలల పాటు అదనపు భత్యం అందించే వారు రెండేళ్ల నుండి ఇవ్వడం లేదు. పనుల్లో భాగంగా పార, గడ్డ పార ఉపయోగించే పురుష కూలీలకు సైతం అదనంగా చెల్లించేవారు. ప్రస్తుతం నిలిపి వేశారు. దీంతో కూలీలకు నష్టం జరుగుతుంది. ఏప్రిల్ నుంచి అదనపు భత్యం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే
- జిల్లాలో ఘనంగా జయంతి వేడుకలు



ఆసిఫాబాద్: జయంతి వేడుకల్లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కలెక్టర్ వెంటేష్ ధోత్రే



ఆసిఫాబాద్: జగ్జీవన్ రాం చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ వెంటేష్ ధోత్రే, ఎస్పీ సురేష్ కుమార్



బెజ్జూర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం డా. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలకు ఎస్పీ సురేష్ కుమార్, అదనపు కలెక్టర్ దాసరి వేణు, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, ఆర్డీఓ లోకేశ్వర్ రావు, వివిధ సంఘాల నాయకులతో హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రిగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంస్కరణల ద్వారా విశేష కృషి చేశారన్నారు. 29 సంవత్సరాల పాటు వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా విశిష్ట సేవలు అందించారని గుర్తు చేశారు. హరిత విప్లవ ఉద్యమంలో భాగస్వామిగా, ఆహార, రక్షణ శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ తన ఆశయాలను ఆచరణ రూపంలో చూపించారని, మహనీయుల ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. విద్య అన్నిటికీ మూలమని, విజయాలకు మార్గమని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, డీఎస్పీ సదయ్య, కలెక్టరేట్ ఉద్యోగులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో

విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో సంఘ భవన కార్యాలయంలో యూనిట్ ఉపాధ్యక్షులు సిరాజ్ ఉల్ హక్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షుడు కరుణ గౌడ్ నేతృత్వంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుర్రాల వేంకటేశ్వర్లు, చిలుకూరి పద్మ, కోమటి పెల్లి లింగయ్య, పుల్లూరి కిష్టయ్య, సుభాష్ సింగ్, ఏ.గౌరక్క, వరలక్ష్మి, చిలుకూరి ప్రభాకర్, యం రాజేశ్వర్, జి.పోచన్న, యస్.నర్సయ్య, బి.వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో

ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ భుజంగరావు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సంతోష్, వంశీ, శ్రీనివాస్, నాగేందర్, కార్మికులు శంకర్, బాలేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వాంకిడి : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం భారత ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్‌రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని లక్ష్మీనగర్, తహసీల్దార్ కార్యాలయంలో జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేసిన వ్యక్తి అని గ్రామ పటేల్ గోగర్ల తిరుపతి కొనియాడారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్ బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను స్మరించారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొట్రంగి సాగర్, చంద్రయ్య, రామయ్య, లింగమూర్తి,



రెబ్బెన

శ్రీ జ, పద్మ, సునీత పాల్గొన్నారు.

బెజ్జూర్ : మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామల తిరుపతి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సమాజ శ్రేయస్సు కోసం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శంకర్, వరుణ్, పద్మకర్, విశ్వనాథ్, పురుషోత్తం, సన్యాసి, తిరుపతి పాల్గొన్నారు.

కౌటాల : భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 117వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ విగ్రహానికి మూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని, మహనీయుడుని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇందులో కాంగ్రెస్ సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్, మాజీ జెడ్పీ చైర్మన్ సిడాం గణపతి, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కెరమెరి : బలహీన వర్గాల గొంతుక జగ్జీవన్ రామ్ అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనంద్ రావు అన్నారు. శుక్రవారం పాత గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ చూపిన బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోగర్ల రాజయ్య, దళిత సంఘాల నాయకులు కంబాల వినేష్, ఆకాష్, రాహుల్ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రావ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని గ్రామాల్లో బాబు జగ్జీవన్‌రావ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు సురేష్, గోపాల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సిర్పూర్(టి) : నాటి సమాజంలో అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రాం అని, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీఓ సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రాం 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానీ నాటి అనగారిన సమాజంలో రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటు తనాన్ని రూపుమాపారని తెలిపారు. తమ వర్గానికి చెందిన ప్రజలు ఉన్నత వర్గాలతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి జగ్జీవన్‌రాం అని కొనియాడారు. కార్యక్రమంలో ఏపీఓ చంద్రయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

రెబ్బెన : బాబు జగ్జీవన్‌రాం స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాతాల్లో ప్రముఖులని జెడ్పీటీసీ వేముర్ల సంతోష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గెస్ట్‌హౌజ్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వేముర్ల సంతోష్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రాం రాజకీయ నాయకులే కాకుండా ప్రముఖ సమరయోధుడిగా, దర్శనికులుగా నవభారత నిర్మాణంలో ప్రముఖులుగా ఉన్నారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. దళిత సమాజం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మినేని శ్రీధర్, గోగర్ల రాజేష్, అరికిల్ల స్వామి, దుర్గం రాజేష్, నరసింహులు, అశోక్, శంకర్, ధర్మయ్య, భుజంగరావు పాల్గొన్నారు.



సిర్పూర్(టి)



పెంచికల్‌పేట్



కౌటాల

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
మంచిర్యాల
శనివారం | ఏప్రిల్ 06, 2024 | www.navatelangana.com

రిజర్వేషన్ల పెంపుపై స్పష్టత ఇవ్వాలి

నవతెలంగాణ-జన్నారం



హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభలో బీసీ కులాల రిజర్వేషన్ల పెంపు విషయాన్ని కాంగ్రెస్ ప్రకటించాలని బీసీ కులాల ఐక్య ఉద్యమ పోరాట సమితి నాయకులు కోరారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బీసీ కులస్తుల రిజర్వేషన్లు పెంచాలని పోరాటం చేస్తున్నామన్నారు. హైదరాబాదులోని తుక్కుగూడలో నిర్వహించే బహిరంగ సభలో కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ల పెంపు విషయాన్ని ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో సమితి నాయకులు కోడూరు చంద్రయ్య, కడార్ల నరసయ్య, కోడిజుట్టు రాజయ్య, ఆడెపు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని తిమ్మాపూర్, రాంపూర్, ఇందన్‌పల్లి, మురిమడుగు, కలమడుగు, కిష్టాపూర్, దేవునిగూడ, కవ్వాల్, రోటిగూడ గ్రామాల్లో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మండల డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఏపీఎం బుచ్చన్న, ఐకేపీ వీఓ లీడర్లు, ఆయా గ్రామాల్లో వేరువేరుగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలన్నారు. దళారుల చేతుల్లో మోసపోవద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర అందిస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

నవతెలంగాణ-నస్పూర్

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. అధికారికంగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలకు కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్‌రెడ్డి, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్‌తో కలిసి హాజరై జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డా.బాబు జగ్జీవన్‌రామ్ 30 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు వివిధ శాఖలలో కేంద్రమంత్రిగా విశిష్ట సేవలు అందించారని అన్నారు. సమాజంలో వివక్షపై పాఠశాల స్థాయి నుంచి వ్యతిరేకిస్తూ బలహీన, అణగారిన వర్గాల సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. భారతదేశ ఉప ప్రధానిగా, వ్యవసాయ, ఆహార, రక్షణ శాఖలతో పాటు వివిధ శాఖలలో మంత్రిగా విశిష్ట సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు..



నస్పూర్ : కలెక్టర్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మున్సిపల్ కార్యాలయంలో

మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా డా.బాబు జగ్గ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ చిట్యాల సతీష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. కార్యక్రమములో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జైపూర్ : భీమారం మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎంపీడీఓ రాధ రాథోడ్ శుక్రవారం జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. బాబు జగ్జీవన్‌రామ్ బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవలు చేసిన నాయకుడు, భారతదేశ రాజకీయాల్లో ముఖ్య పాత్ర పోషించిన వక్తి, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిగా వక్తలు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా భీమారం మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జలంపల్లి తిరుపతి, గాలిపల్లి సత్యనారాయణ, దుర్గం లక్ష్మన్, సకినారపు మల్లేష్, సకినారపు రాజేష్ పాల్గొన్నారు.

జైపూర్‌లో..

జైపూర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘణంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణ, ఎంపీఓ అనిల్ కుమార్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

మందమర్రి : మున్సిపాలిటీ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం కమిషనర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లు దఅర్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ అచ్యుత్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్యాంసుందర్, ఇన్‌చార్జి టీఎంసీ రఘురాం, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ శ్యాంబాబు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోపికృష్ణ పాల్గొన్నారు.

కాసిపేట : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి కార్యక్రమం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట అంబేద్కర్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు జాడి పోశం ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘ నాయకులు బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల సహాయ కార్యదర్శి దుర్గం రామచందర్, సలహాదారులు లంక లక్ష్మణ్, రామ టెంకి వాసుదేవ్, నవనందుల తిరుపతి, మైదాము రమేష్, మైనారిటీ సెల్ నాయకుడు కరీం, సభ్యులు రత్నం బానయ్య పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : మండలంలోని రంగపేట గ్రామంలో అంబేద్కర్ వారసుల కాలనీలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిప్పకుర్తి నారాయణ, మండల నాయకులు తోటపల్లి మహేందర్, కలమడగు సిసింద్రీ, మేది మల్లేష్, కలమడుగు నర్సయ్య, చొప్పదండి సత్తయ్య, ముడావత్ వెంకటేష్, మరమం సతీష్, చిప్పకుర్తి కిషన్, కళమడుగు శ్రీకాంత్, మంతెన ప్రదీప్ పాల్గొన్నారు.

జన్నారం : అందరికీ స్ఫూర్తినిచ్చే వ్యక్తి జగ్జీవన్‌రామ్ అని అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు భరత్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంబేద్కర్ భవన్‌లో వివిధ సంఘాల నాయకులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బోర్లకుంట ప్రభుదాస్ మామిడిపల్లి ఇంద్రయ్య, దూమల్ల రమేష్, ప్రభాకర్, దేవయ్య, భాస్కర్ గౌడ్, నరేష్ పాల్గొన్నారు.



జైపూర్‌లో..



మందమర్రిలో..



లక్షెట్టిపేటలో..



జన్నారంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి

ఆత్మహత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి



నవతెలంగాణ-జన్నారం

తన కుమారుడు ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేయాలని జన్నారం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ టీచర్ తోకల సరస్వతి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన కుమారుడు తోకల రాకేశ్ కడెం ప్రాజెక్ట్ డివిజనస్ ఈఈ ఆఫీస్‌లో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించేవాడని అదే ఆఫీస్‌లో పని చేసే సూపరిండెంట్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌లు గత కొంత కాలంగా వేదిస్తున్నారని ఆరోగ్యం బాగలేనప్పటికి సెలవులు కూడ ఇవ్వకుండా కించపరిచే విధంగా మాట్లాడటం వల్ల మనస్థాపంతో తన కుమారుడు మార్చి 14న పురుగుల మందు తాగడంతో కరీంనగర్ హస్పిటల్ కు తరలించామని చికిత్స పొందుతూ మార్చి 16న మరణించాడని తెలిపారు. తన కుమారుడు ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన సూపరిండెంట్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌లపై చట్టరీత్య చర్యతీసుకోవాలని మార్చి 16న పోలీసులకు లిఖిత పూర్వకంగా పిర్యాదు చేసినప్పటికి ఇప్పటి వరకు వారిని అరెస్ట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడు ఆత్మహత్య చేసుకోవడం వల్ల కుటుంబం మొత్తం మనో వేదనకు గురవుతున్నామని ఇప్పటికైన పోలీసులు వారిని అరెస్ట్ చేసి చట్ట రీత్య చర్యలు తీసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ తిమ్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా మల్లేష్

నవతెలంగాణ-జన్నారం



బీఆర్ఎస్ తిమ్మాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా జునుగురు మల్లయ్యను నియమించినట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా రాజారాంరెడ్డి మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం చేసి, కార్య కర్తలు ఐకమత్యంగా ఉండి ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా జునుగురి మల్లయ్య మాట్లాడుతూ, గ్రామ కమిటీ అధ్యక్షునిగా నియమించిన ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ మండల అధ్యక్షుడు గుర్రం రాజారాంరెడ్డి ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, పార్టీ ముఖ్య నాయకులందరికీ అభినందనలు తెలిపారు.

రేపు బీసీ చైతన్య యాత్రను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నస్పూర్

ఈ నెల 7న మంచిర్యాలలో ప్రారంభం కానున్న బీసీ చైతన్య యాత్రను ప్రజలు జయప్రదం చేయాలని బీసీ ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బీసీ చైతన్య యాత్ర కరపత్రాలను శుక్రవారం మంచిర్యాలలో విడుదల చేశారు. సమాజంలో 70 శాతం జనాభా కలిగిన బీసీ వర్గాల న్యాయమైన ఆకాంక్షలను రాజకీయ పార్టీలు పట్టించుకోవడంలేదని వారు విమర్శించారు. బీసీ జనఘణన రిజర్వేషన్ల పెంపు సాధనకు మెజార్టీ వర్గ ప్రజలు సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. మహాత్మా పూలే చూపిన బాటలో బహుజన చైతన్యంతో మనువాదానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు. బీసీ వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజలను జాగృతం చేయడం కోసమే బీసీ ప్రజా చైతన్య యాత్రను మంచిర్యాలలో జిల్లాలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదివారం ఉదయం పది గంటలకు మంచిర్యాల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీసీ చైతన్య యాత్ర ప్రారంభమవుతుందని. ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి, మంచిర్యాల జిల్లా బీసీ ఉద్యమ నాయకురాలు పేరం అలేఖ్య ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. బీసీ చైతన్య యాత్ర ప్రారంభ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, ఉపాధ్యక్షులు నీరటి రాజన్న, చలమల్ల అంజయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ నస్పూర్

జిల్లాలో వేసవికాలం పూర్తి అయ్యే వరకు ప్రజలందరికీ సరిపడా తాగునీటిని అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిషన్ భగీరథ ఇన్‌టెక్ వెల్‌లను మిషన్ భగీరథ ఈఈ మధుసూదన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు సెగ్మెంట్ పరిధిలో వేసవికాలం పూర్తయ్యే వరకు నిరంతరం తాగునీటి సరఫరాకు కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి అందుతున్న తాగునీటి సరఫరా ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యలు తలెత్తినట్లయితే త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం క్రింద జిల్లాలో జరుగుతున్న నీటి సరఫరాపై ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులు, పవర్ బోర్స్ పాయింట్ల ద్వారా సరిపడా నీటిని అందించడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను, స్థానిక నీటి వనరులను గుర్తించి నీటి పరీక్షించి తాగేందుకు అనువుగా ఉండే వాటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి రోజు నీటిని సరఫరా చేయాలని తెలిపారు. పైప్‌లైన్ల లీకేజీ సమస్యలు, బోర్‌వెల్‌ల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి నీటి సరఫరాను పున:రుద్ధరించేలా త్వరితగతిన పనులు చేపట్టాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని 6 మున్సిపాలిటీలకు నీటి తరలింపుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత అధికం అవుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే 3 నెలలు ప్రతి ఇంటికి అందించేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు.



అనాథ పిల్లలకు ఆర్థిక సాయం



నవతెలంగాణ-మందమర్రి

రెండవ జోన్ ప్రాంతంలో ఇటీవలే ఓజ్జా భూమక్క మరణించడంతో ఆమె పిల్లలు హార్దిక్ (7), కార్తీక్ (5)లు అనాథలు కావడంతో అడ్వకేట్ రంజిత్ గౌడ్ మా పద్మావతి వెల్ఫేర్ ఫౌండేషన్స్ తరుపున ఇద్దరు పిల్లల కోసం రూ.12,000 నగదు, 25 కిలోల బియ్యాన్ని అందచేశారు. సంస్థ వ్యవస్థాపకులు అడ్వకేట్ రంజిత్ గౌడ్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్స్‌కి సహాయం చేసిన దాతలందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనకయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు గుడ్ల రమేష్, పట్టణ ఉపాధ్యక్షుడు బుర్ర ఆంజనేయులు, చెన్నూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సట్ల సంతోష్, యూత్ కాంగ్రెస్ స్టేట్ సెక్రటరీ మహంతి అర్జున్, తిరుమలరెడ్డి పాల్గొన్నారు.

72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం

నవతెలంగాణ-జైపూర్

వంద మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేధించాలని సింగరేణి 2024-25 సంవత్సరంలో 72 మిలియన్ టన్నుల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుంది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఆరంభం నుండే నెల వారి ఉత్పత్తి లక్ష్యాలతో ముందుకు సాగాలని నిర్ణయించుకుంది. ఏరియాల వారిగా నిర్దేషించుకున్న ఉత్పత్తి సాధించడంపై దృష్టి సారించాలని యాజమాన్యం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక సంవత్సరం మొదటి నెల నుంచి చివరి నెల వరకు నెల వారి టార్గెట్లను అధిగమించాలని భావిస్తోంది. 2023-24 సంవత్సరంలో వార్షిక ఉత్పత్తి లక్ష్యం 70 మిలియన్ టన్నులు కాగా 2024 మార్చి 31 నాటికి 70 మిలియన్ టన్నుల ఉత్పిత్తి లక్ష్యాన్ని అధిగమించి అదనంగా 0.2 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించింది. 2024 ఎప్రిల్ 01 నుండి మొదలైన ఆర్థిక సంవత్సరంలో ప్రణాళికా బద్ధగా ఉత్పత్తి ఉత్పాదకతను పెంచుకోవడం కోసం తీసుకోవల్సిన చర్యలపై సింగరేణి యాజమాన్యం దృష్టి సారించింది. అదేవిధంగా కొత్తగా అందుబాటులోకి వస్తున్న గనులు, ఓపన్‌కాస్ట్ గనుల ద్వార ఉత్పత్తిని ప్రారంభించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఓరియంట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ ఓరియంట్ కంపెనీ ప్రెసిడెంట్ సత్యవ్రత శర్మ, యూనిట్ హెడ్ మహేంద్ర ప్రతాప్ జోషి అద్వర్యంలో ఓరియంట్ యాజమాన్యం సీఎస్ఆర్ నిధులతో కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యవసర ఈసీజీ మెషిన్, కరెంట్ బ్యాక్ అప్ బ్యాటరీలు, వీల్ చైర్, స్ట్రెచర్, 10 బీపీ మెషిన్స్, ఆర్వో వాటర్ ప్లాంట్ అందించారు. దేవాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ వెల్ నెస్ సెంటర్‌కి వాటర్ స్టోరేజ్ ట్యాంక్, పేషెంట్ల కోసం పరుపులు, మెత్తలు, బెడ్ షీట్లు, స్క్రీన్, స్టూల్‌లు అందించారు. దేవాపూర్ ప్రభుత్వ హై స్కూల్‌లో బోర్ పంపు, ఆర్వో వాటర్ ప్లాంట్, వాటర్ స్టోరేజ్ ట్యాంకులు, యూరినల్ బేసిన్స్ అందించారు. దేవాపూర్‌లోని బాలికల ఆశ్రమ పాఠశాలకు బెంచీలు, డెస్కులు, గ్రీన్ బోర్డు ఆట వస్తువులను పంపిణీ చేశారు. బెల్లంపల్లిలో అమ్మ అనాథ శరణాలయం వారికి సంవత్సరానికి సరిపడా రూ.2.80 లక్షల విలువ గల సామాగ్రి, వాటర్ కూలర్, వాటర్ ప్యూరిఫయర్, 16 పరుపులు, ఆట వస్తువులు అందించారు. మంచిర్యాలలో రెడ్ క్రాస్ సోసైటి ఆశ్రమంలోని అనాథ పిల్లలకు, వృద్దుల కోసం కూలర్, డొమెస్టిక్ డ్రింకింగ్ వాటర్, ప్యూరిఫయర్, రూ.3 లక్షల విలువ గల తిండి సామాగ్రి అందించారు. ఓరియంట్ కంపెనీ సేవా కార్యక్రమాలను పలువురు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాల్లో ఓరియంట్ అధికారులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు పండ్ల పంపిణీ

నవతెలంగాణ-మందమర్రి

బాబు జగ్జీవన్‌రావ్ జయంతి సందర్భంగా శుక్రవారం సదా సేవ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సింగరేణి పారిశుధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సదాశివ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంఘీ సంతోష్ బాబు జగ్జీవన్ రామ్ సమాజానికి చేసినటువంటి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సుద్దాల జనార్ధన్, కృష్ణ, ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.



క్రైస్తవ, మైనారిటీ ఫైనాన్స్ చైర్మన్‌కు ఆహ్వానం

నవతెలంగాణ-నస్పూర్



తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ, మైనారిటీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ దీపక్ జాన్‌ను మంచిర్యాల జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాస్టర్ సామ్యుల్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ కమ్యూనిటీకి సంబంధించి అనేక విషయాలు చర్చించామని, మంచిర్యాల జిల్లాకు ఆహ్వానించామని, సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే తప్పక వస్తానని అన్నారు. క్రిస్టియన్ కమ్యూనిటీకి, పాస్టర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలను, పాస్టర్లకు నెలవారి ఆదాయం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. క్రిస్టియన్ కమ్యూనిటీలో ఉన్న స్త్రీలకు కుట్టు మిషన్, చిన్న ఉపాధి పనులు చేసుకునే వారికి ఫైనాన్స్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ కొండ్ర ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ సుధాకర్, ట్రెజరర్ పాస్టర్ జానియా కన్నూరి పాల్గొన్నారు.

తాగునీటి కోసం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి

నవతెలంగాణ-ఇంద్రవెల్లి



మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మండలంలోని బుర్సాన్ పటార్ గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిశీలించారు. బుర్సాన్ పటార్‌తో పాటు రాంజీ గూడలో నీటి ఎద్దడి అధికంగా ఉందని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ నిధులతో పైప్‌లైన్ నిర్మించి, రాంజీగూడ వాసులకు తాగునీరు అందించాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భాను కుమార్, లింగన్న పాల్గొన్నారు.

ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

నవతెలంగాణ-కుభీర్



మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం భారత మాజీ ఉపప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూజలు చేసి పూలమాలవేసి నివాళులర్పించారు అంగన్‌వాడీ టీచర్ జి.సత్యశీల మాట్లాడుతూ ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని ఆయన అడుగుజాడల్లో నడువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- మాజీ మంత్రి జోగురామన్న



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న ఆరోపించారు. కాంగ్రెస్ వైఖరిని నిరసనగా శనివారం రైతు దీక్ష చేపడుతున్నట్టు తెలిపారు. ఈమేరకు శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుతో కలిసి మాట్లాడారు. అధికారంలోకి రాకముందు రైతులకు అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు విస్మరించిందని ఆరోపించారు. రైతు బంధు, రూ.2లక్షల రుణమాఫీ చేయలేదన్నారు. రైతు కూలీలకు రూ.12 వేలు సంవత్సరానికి ఇస్తామని, ప్రకటించి దాన్ని అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇలా రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలనే డిమాండ్‌తో శనివారం పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతుదీక్షను చేపడుతున్నామని తెలిపారు. పట్టణంలోని ఆర్ అండ్ బి వద్ద ఉదయం 10 గంటల నుంచి రైతు దీక్ష ప్రారంభం అవుతుందని, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు అజయ్, విజ్జగిరి నారాయణ, కుమ్ర రాజు, ఎంపీపీ రమేష్, పరమేశ్వర్, ఆశ్రాఫ్, సతీష్, రాజన్న. వేణు గోపాల్ యాదవ్, కొండా గణేష్, లక్ష్మణ్, భూమన్న, కరుణ పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-సిర్పూర్(టి)

సిర్పూర్ గ్రామంలోని గోవింద్‌పూర్ కాలనీకి చెందిన కాంటె ప్రవీణ్(24) అనే వ్యక్తి తాగుడుకు బానిసై గురువారం రాత్రి ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. పోలీసులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం కాంటె ప్రవీణ్ తల్లిదండ్రులతో కలిసి ఇంటి వద్ద కూలీ పనిచేసుకుంటూ ఉండేవాడు. సంవత్సరం క్రితం నుండి మద్యానికి బానిసై ఇంటిలో ఏ పని చేయకుండా ఉండేవాడు. కూలీ పని చేసి వచ్చే డబ్బుతో తాగేవాడు. గత సంవత్సరం హిజ్రాలతో కలుస్తానని కుటుంబీకులకు చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడు. అక్కడ వారితో రెండు నెలల వరకు ఉండి అధికంగా మద్యం సేవించేవాడు. దీంతో అతని ఆరోగ్యం క్షీణించిందని కుటుంబసభ్యులకు తెలియడంతో ఇంటికి తీసుకొచ్చారు. ఇంటికొచ్చిన తర్వాత మంచిగా ఉన్నాడు. మళ్లీ తిరిగి హిజ్రాలతో వెళ్తానని తరచూ గొడవపడేవాడు. దీంతో కుటుంబసభ్యులు మందలించడంతో జీవితంపై విరక్తి చెంది గురువారం రాత్రి కుటుంబ సభ్యులు భోజనం చేసి పడుకున్న అనంతరం రాత్రి మద్యం మత్తులో ఎలుకల మందు తాగి కడుపునొప్పి వస్తుందని తన తల్లికి చెప్పాడు. ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కాగజ్‌నగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి తండ్రి గుండాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

భార్య రాకపోవడంతో..

మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన కోట శ్రీశైలం(30) అనే వ్యక్తి భార్య పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురై చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ దీకొండ రమేష్ కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం శ్రీశైలంకు మూడు సంవత్సరాల క్రితం భూపాలపట్నం గ్రామానికి చెందిన సరితతో వివాహమైంది. వారికి ఒక కుమారుడు ఉన్నాడు. ప్రస్తుతం తొమ్మిది నెలల గర్భవతి. వీరికి నాలుగు నెలల క్రితం చిన్నచిన్న గొడవలు జరిగాయి. పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించినప్పటికీ ఆమె రాకపోవడంతో మద్యానికి బానిసాయ్యడు. గురువారం రాత్రి తన మేనమామ మొగిళి భీమయ్య కుమారుడి రిసెప్షన్ ఉండగా అక్కడికి వెళ్లి భోజనం వడ్డించి రాత్రి మద్యం సేవించి మద్యం ఇంటికి వచ్చి పడుకున్నాడు. తన తండ్రి సత్తయ్య ఉదయం నాలుగు గంటలకు లేచిచూడగా కొడుకు లేకపోవడంతో వారి ఇంటి వెనకాల ఉన్న టేకు చెట్టుకు ఉరేసుకొని కనిపించారు. మృతుడి తండ్రి సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

బీజేపీలో పలువురి చేరిక



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎమ్మెల్యే పాయల శంకర్ సమక్షంలో శుక్రవారం ఆయన నివాసంలో బేల మండలంలోని చప్రాల గ్రామానికి బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పాయల శంకర్ బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీని ప్రజలు చూడాలనుకుంటున్నారని అన్నారు. అదే నిర్ణయంతో పార్లమెంట్ ఎన్నికల్లో సహకరించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎంపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని నూతనంగా పార్టీలో చేరిన వారికి సూచించారు. బీఆర్ఎస్ మునిగిపోయే నావ అని అందులో భవిష్యత్తు లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు దత్త నికం, మురళీధర్, పోశెట్టి, వెంకటేష్, శివ, సాయి కృష్ణ, విజయ్, మయూర్ చంద్ర పాల్గొన్నారు.

ఆపరేషన్ ఏనుగు కథ సుఖాంతం

- ప్రాణహితదాటి మహారాష్ట్రకు వెళ్లిన ఏనుగు
- ఊపిరి పీల్చుకున్న మూడు మండల ప్రజలు



ప్రాణహిత తీరం వద్ద మహారాష్ట్ర, తెలంగాణ అటవీ అధికారులు

నవతెలంగాణ-బెజ్జూర్

ప్రాణహిత నదికి కేవలం రెండు కిలో మీటర్ల దూరంలోని మొర్రిగూడ వద్ద ఏనుగు సంచరిస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం ప్రాణహిత తీరం వైపు అడుగులు వేస్తూ గ్రామస్తులకు కనిపించింది. దారి తప్పి వచ్చిన ఏనుగు శుక్రవారం రాత్రి వరకు ప్రాణిహిత తీరం దాటి మహారాష్ట్రకు వెళ్లింది. రెండు రోజుల పాటు ప్రజలు భయందోళన పరిస్థితుల్లో ఉన్నారు. అటవీ శాఖ అధికారులు కూడా ఏనుగును పట్టేందుకు చేసిన యత్నాలు ఫలించలేదు. దీంతో శుక్రవారం రాత్రి ప్రాణహిత దాటి మహారాష్ట్రకు వెళ్లిపొంది. దీంతో అపరేషన్ ఎలిఫెంట్ కథ సుఖమైంది.

ఊపిరి పీల్చుకున్న మూడు మండలాల ప్రజలు

రెండు రోజులుగా ఏనుగు భయంతో బెజ్జూర్, పెంచికల్‌పెట్, చింతలమానేపల్లి మండలాల ప్రజాలు ఆందోళనలో ఉన్నారు. రెండురోజుల వ్యవధిలో ఇద్దరిని చంపిన ఏనుగు ఇంకా ఎంత మందిని చంపుతోందని భయపడ్డారు. ఈ క్రమంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు, బలగాలు ఏనుగును కదలికలను గుర్తించి పట్టుకునేందుకు ఎంతో శ్రమించారు. డ్రోన్లు ఉపయోగించిన దాని జాడ కనిపించలేదు. చివరికి అది ప్రాణహిత దాటి మహారాష్ట్రకు వెళ్లిపోవడంతో ప్రజలు ఉపిరి పిల్చుకున్నారు.

ప్రకృతి వనంలో బీభత్సం

పెంచికల్‌పేట్ మండలం కమ్మర్‌గాం సమీపంలో శుక్రవారం ఉదయం గజరాజు బీభత్సం సృష్టించింది. వరి పొలంలో ఆహారం తిని పల్లె ప్రకృతి వనాన్ని చిందరవందర చేసింది. ఏనుగు కనిపిస్తే రెచ్చగొట్ట వద్దని, అరుపులు కేకలతో బెదిరించవద్దని సీఎఫ్ఓ శాంతారామ్ తెలిపారు. అలా చేస్తే ఏనుగు ద్వారా ప్రాణ హాని కలిగే అవకాశముందని హెచ్చరించారు.

రెండు రోజుల్లో బూరెపెల్లి నుండి కమ్మర్‌గాం వరకు ప్రయాణం

మహారాష్ట్ర అడవి ప్రాంతం నుండి తెలంగాణలోని చింతలమానపల్లి మండల్ బూరెపెల్లి అటవీ ప్రాంతాల్లో అడుగుపెట్టిన ఏనుగు రెండు రోజుల్లో అటవీ ప్రాంతం గుండా కమ్మర్‌గాం ప్రాణహిత పరిసరాలకు చేరుకుంది. సుమారు 60 నుండి 70 కిలోమీటర్ల వరకు ఏనుగు ప్రయాణించినట్లు తెలుస్తుంది. మహారాష్ట్ర అటవీ ప్రాంతానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఏనుగు సంచరించింది.

సిగ్నల్ కోసం అధికారుల తిప్పలు

రెండు రోజుల నుండి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఏనుగు కమ్మర్‌గాం పరిసర ప్రాంతాల అడవీ ప్రాంతాల్లోకి చేరుకుందని తెలియడంతో అటవీ అధికారులు కమ్మర్‌గాం అటవీ ప్రాంతానికి చేరుకున్నారు. ఏనుగుని ట్రాకింగ్ చేయడానికి డ్రోన్ కెమెరాను ఉపయోగించారు. సిగ్నల్ వ్యవస్థ లేకపోవడంతో ఫోన్లు పనిచేయక అటవీశాఖ అధికారులు, పాత్రికేయులు ఇబ్బందులు పడ్డారు. మహారాష్ట్ర నుండి ట్రాకింగ్ సిబ్బంది అటవీ శాఖ సిబ్బంది ఏనుగును మహారాష్ట్ర అడవీలోకి పంపించేందుకు ప్రయత్నాలు చేశారు. మురళీగూడ ప్రధాన రహదారి నుండి ఏనుగు అటవీ ప్రాంతాలకు వెళ్తున్న క్రమంలో ఆటో పక్కనుండి ఏనుగు వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు.



ఏనుగును ట్రాక్ చేసేందుకు వచ్చిన మహారాష్ట్ర అటవీ శాఖ టీం వాహనం



సిగ్నల్ కోసం పాట్లు పడుతున్న అధికారులు

రాజ్యాంగం జోలికొస్తే ఊరుకోం

- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్



నవతెలంగాణ-నస్పూర్

రాజ్యాంగం జోలికి వచ్చిన, మార్చాలని చూసిన ఊరుకునేది లేదని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రానికి చేరుకున్న రాజ్యాంగ రక్షణ యాత్రకు మాలమహానాడు రాష్ట్ర, జిల్లా నాయకులు, మహిళా సంఘ నాయకురాలు, ప్రజాసంఘాలు స్వాగతం పలికారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి రాజ్యాంగ రక్షణ యాత్రను ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడారు. ఎస్సీ, బీసీ, మైనార్టీలు అన్ని కుల, మతాల వారికి రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ఉందన్నారు. బీజేపీ మధ్యయుగం నాటి పాలన కొనసాగిస్తుందని ప్రజలను కులాలుగా, మతాలుగా విడగొడుతుందని, మతాల మధ్య చిచ్చు పెడుతుందని, తన రాజకీయ లబ్ధి కోసం అన్యాయాని ఒడిగడ్తుందని అన్నారు. రాజ్యాంగం ఉంటే దేశ పౌరులకు రక్షణ ఉంటుందని అన్నారు. రాజ్యాంగం వలన హక్కులు ఉంటాయని హక్కులు ఉంటే సమస్యల పరిష్కారం ఉంటుందని, ఈ దేశ పౌరులు కుల మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని 8వ తేదీన జరిగే రాజ్యాంగ రక్షణ యాత్ర ముగిపు సభను విజయవంతం చేయాలని తెలిపారు. నేడు కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదుల ధ్వంసం అవుతున్నాయని, 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అనే వరకు తెగించారని మండిపడ్డారు. కులాలు మతాలు ఆధారంగా పరిపాలన కొనసాగించాలని భావిస్తున్నారని, మనిషిని మనిషిగా చూడకుండా ఈ దేశ రక్షణ కవచమైన భారత రాజ్యాంగంపై గౌరవం లేకుండా వివరిస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరును ప్రతి ఒక్కరం ఖండించాల్సి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జై భీమ్ సైనిక దళ్ కోన్వీనర్ అసాదిపురుషోత్తం, జిల్లా అధ్యక్షుడు గజ్జెల్లి లక్ష్మణ్, మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షుడు గరిసే రామస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు జింజుపల్లి నర్సింగ్, నంది నారాయణ, సురిమిల్ల రంజిత్, భీమిని సాయి, కర్రె శ్రీనివాస్, మాలే శేఖర్, బొడ్డు సాగర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-కడెం

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హజరయ్యారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సుగుణ హాజరై ముందుగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సుగుణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మతోన్మాద పార్టీ అని, బీజేపీకి ఓటు వేస్తే బడుగు బలహీన వర్గాలు భారీ మూల్యం చెల్లించక తప్పదని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి ప్రజలకు సేవలు అందించే నాయకులను గుర్తించి, వారికి తగిన ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. పార్లమెంటులో ప్రజా సమస్యల సాధనకై నిరంతరం కృషి చేస్తానని ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలల గడువులోనే ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్, ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10లక్షల భీమా, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఉచిత కరెంటు పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. కాంగ్రెస్ చెప్పేది చేస్తుందని, చేసేదే చెబుతుందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. అనంతరం మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, బీజేపీ, బీఆర్ఎస్, నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కడెం ఎంపీపీ ఆంటోనీ అలెగ్జాండర్, మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, నిర్మల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరు సతీష్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గొల్ల వెంకటేష్, పట్టణ అధ్యక్షులు వాజీద్ ఖాన్, నిర్మల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు తారి శంకర్, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దుర్గ భవాని, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరపటి రమేష్ వర్మ, పలు గ్రామాల ఎంపీటీసీ కట్ల సింధుజ సాగర్, మాజీ ఎంపీటీసీ ముత్తినేని తిరుపతి, మాజీ సర్పంచులు గొల్ల వేణుగోపాల్, కొండాపురం అనూష లక్ష్మణ్, ఆకుల బాలవ్వ లచ్చన్న, రాజమణి, సత్తమ్మ గంగన్న, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడిగెల భూషణ్, ఇస్రు పటేల్, తాళ్లపెల్లి రమేష్, రహీం, బబ్లు, రేంకల శ్రీను, కొప్పుల రమేష్, జక్కుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఎస్పీఎం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలం నాగంపేట పంచాయతీ పరిధిలోని గువ్వలగూడ గ్రామంలో శుక్రవారం స్పర్శ ఫౌండేషన్, సిర్పూరు పేపర్ మిల్లు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీఎం చీఫ్ మేనేజర్ రమేష్ రావు మాట్లాడుతూ వాతావరణ మార్పుల వల్ల సంభవించే వ్యాధుల నివారణ కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మారుమూల గ్రామాల ప్రజలకు వైద్య సేవలందించడమే స్పర్శ ఫౌండేషన్ లక్ష్యమన్నారు. ఈ శిబిరంలో ఎస్పీఎం డాక్టర్ భాను ప్రకాష్ వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిల్లు ప్రతినిధులు తుమ్మ రమేష్, సదాశివ, అశోక్ కుమార్, పంచాయతీ ప్రత్యేకాధికారి రామకృష్ణ, మిల్లు ఆస్పత్రి సిబ్బంది సిస్టర్ రేఖ, శ్రీవాణి, తస్నీరు విజయ, ఆశ వర్కర్లు ప్రమీల, రజిత పాల్గొన్నారు.

మూడు సెల్‌ఫోన్‌ల అప్పగింత



నవతెలంగాణ-కాగజ్‌నగర్

పట్టణంలో గతంలో పోయిన మూడు సెల్‌ఫోన్లను పోలీసులు సాంకేతిక సహాయంతో గుర్తించి శుక్రవారం బాధితులకు అందించారు. స్థానిక వైద్యుడు కర్రె వెంకటేష్‌కు చెందిన వన్‌ప్లస్ (30 వేల విలువ) సెల్‌ఫోన్, మధు శైలేంద్రకు చెందిన వివో వి-25 (30 వేల విలువ), రవికుమార్‌కు చెందిన వన్‌ప్లస్ (28 వేల విలువ) సెల్‌ఫోన్‌లు పోగా బాధితులు ఫిర్యాదు చేశారు. సీసీటీఎన్ఎస్ కానిస్టేబుల్ ఇ.నవీన్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన సెల్‌ఫోన్లను ట్రేస్ చేయగా, సీఐ శంకరయ్య సదరు బాధితులకు అందించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ నవీన్‌ను సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

7న కవిసమ్మేళనం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

క్రోధి నామ సంవత్సరం ఉగాది పర్వాదినాన్ని పురస్కరించుకొని, 7న ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో మధ్యాహ్నం 3గంటలకు కవి సమ్మేళనం నిర్వహించబడుతుందని ఐత్యారం ముచ్చట్లు కవులు, రచయితలు, నిమ్మల ప్రశాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కవి సమ్మేళనంలో కవులు, రచయితలు ఏదైనా సామాజిక అంశంపై కవితలు చెప్పవచ్చని తెలిపారు. అనంతరం కవులకు, కళాకారులకు జ్ఞాపికలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9848643669, 9346727719, 7892947889 సంప్రదించాలని తెలిపారు.

రామ మందిరం నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

మండలంలోని రామాయి గ్రామంలో నూతనంగా నిర్మించే రామ మందిర నిర్మాణానికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామమందిర నిర్మాణానికి సమిష్టిగా కృషి చేస్తున్న గ్రామస్తులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో రామాయి గ్రామస్తులు జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగ్జీవన్ స్పూర్తిని చాటాలి

- నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



నవతెలంగాణ-ఆదిలాబాద్

భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ స్పూర్తిని చాటేలా విధులు నిర్వహించాలని నిర్మల్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. శుక్రవారం నిర్మల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం దేశానికి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం బాబుజగ్జీవన్ రాం చేసిన కృషి ఏనలేదన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుంటు ప్రతి పేదోడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఎస్‌డీఓ రాజేశ్వర్, డిఆర్ఓ భూజంగరావ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.